A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



సంచిక :01 సంపుటి : 109 శనివారం నవంబర్ 04 - 2023 పేజీలు 4. వేల :4 /




## లక్షలాది ప్రభుత్వ ఉద్యోగుల, టీచర్ల, పెన్షనర్ల భారీ ర్యాలీ.

### -పాత పెన్షన్ స్కీమును పునరుద్ధరించి పోస్టులను భర్తీ చేయాలి.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ నవంబర్ 03:
ఢిల్లీలో శుక్రవారం లక్షలాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఆఫీసర్లు, టీచర్లు, పెన్షనర్లు భారీ ర్యాలీ నిర్వహించి రామ్ లీలా మైదానంలో బహిరంగ సభలో పాత పెన్షన్ స్కీమును పునరుద్ధరించాలని, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వ రంగ సంస్థలతో సహా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్లలో ఖాళీగా ఉన్న లక్షలాది పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారని ఉద్యోగుల, ఆఫీసర్ల, పెన్షనర్ల జాతీయ నేత వి. కృష్ణ మోహన్ తెలిపారు.
ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఏ.ఐ.ఎస్.జి.ఈ.ఎఫ్), కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ %ఁ% వర్కర్స్ (సీ.సీ.జీ.ఈ.డబ్లూ), స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( ఎస్.టీ.ఎఫ్.ఐ), పెన్షనర్ల అసోసియేషన్, సీ.సీ.జీ.జీ.ఓ.ఓ, ఇన్కమ్ టాక్స్ తదితర సంఘాల ఆధ్వర్యంలో ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణలను ఆపాలని, ట్రేడ్ యూనియన్ హక్కులను పరిరక్షించాలని, 8వ కేంద్ర వేతన కమీషన్ ను ఏర్పాటు చేయాలని, 18 నెలల డి.ఏ/ డి.ఆర్ బకాయిలను విడుదల చేయాలని, కారుణ్య నియామకాలకు అడ్డంకులను తొలగించాలని నినదించారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లనుండి ఎన్.జీ.ఓ అసోసియేషన్లు, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ.టి.ఎఫ్), ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా), పోస్టల్ తదితర సంఘాల నుండి వేలాది మంది ఢిల్లీ భారీ ర్యాలీలో పాల్గొని తమ న్యాయబద్ధమైన కోర్కెలను వెంటనే పరిష్కరించాలని, లేనట్లయితే నిరవధిక సమ్మెతో సహా తమ ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఎన్.పి.ఎస్ ను రద్దు చేసి, సీ.సీ.ఎస్ పెన్షన్ రూల్స్, 2021ను అందరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఆఫీసర్లు, టీచర్లు, పెన్షనర్లు, ప్రభుత్వ రంగ సిబ్బందికి వర్తింప చేసి పాత పెన్షన్ స్కీమును ( ఓ.పి.ఎస్) పునరుద్ధరించాలని, క్యాజువల్, కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్, డైలీ వేతనాల కార్మికులను పర్మినెంట్ చేయాలని, వేతన సవరణ జరపాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ వ్యతిరేక విధానాలను విడనాడాలని వి. కృష్ణ మోహన్ డిమాండ్ చేశారు.

## సీఎం జగన్‌కు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ నవంబర్ 3:
ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి సుప్రంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అక్రమాస్తుల కేసులో జగన్‌కు సుప్రీం నోటీసులు జారీ చేసింది.జగన్‌తో పాటు సీబీఐకి కూడా ఉన్నతన్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. జగన్ కేసులకు సంబంధించి దాఖలైన పిటీషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఇందులో భాగంగా జగన్ అక్రమాస్తుల కేసులో విపరీతమైన జాప్యం ఎందుకు జరగుతుందని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. విచారణ ఎందుకు జాప్యం అవుతుందో కారణాలు చెప్పాలని సీబీఐకి కోర్టు ఆదేశాలు జారీ చేస్తూ తదుపరి విచారణ జనవరికి వాయిదా వేసింది. ఈ కేసులో ప్రతివాదులందరికీ సుప్రీం నోటీసులు జారీ చేసింది.జగన్ కేసుల విచారణను వేరే రాష్ట్రానికి మార్చాలని ఎంపీ రఘురామ సుప్రీంలో పిటీషన్ వేశారు. జగన్ కేసులపై సుప్రీంలో ఎంపీ పిటీషన్ దాఖలు చేశారు. తెలంగాణ సీబీఐ కోర్టులో జగన్ కేసులపై విపరీతమైన జాప్యం జరుగుతోందని.. 3071 సార్లు జగన్ కేసును సీబీఐ కోర్టు వాయిదా వేసినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. జగన్ ప్రత్యక్ష హాజరుకు కూడా సీబీఐ కోర్టు మినహాయింపు ఇచ్చిందన్నారు. వందల కొద్ది డిశ్చార్జి పిటీషన్లు వేసినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు.
అయితే రఘురామ పిటిషన్‌పై సుప్రీం పలు ప్రశ్నలు సంధించింది. జగన్ అక్రమాస్తుల కేసుకు ఎంపీ రఘురామకు ఏమిటి సంబంధమని కోర్టు ప్రశ్నించారు.ఎంపీ రఘురామ ఫిర్యాదుదారు కాదని.. బాధితుడు కూడా కానప్పుడు ఆయనెందుకు పిటీషన్ వేశారని సుప్రీం ధర్మాసనం అడిగింది. ఫిర్యాదుదారు




కానప్పటికీ పిటీషన్ దాఖలు చేయవచ్చని ఎంపీ రఘురామ తరపు సీనియర్ న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే మూడో వ్యక్తి ఎందుకు పిటిషన్ వేశారని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన వ్యక్తి కదా అని కోర్టు అడుగగాఎంపీ రఘురామ కూడా వైసీపీ ఎంపీనే అని ఎంపీ తరపు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలియజేశారు.

## సొమ్ము కేంద్రంది సోకులు జగన్ ప్రభుత్వంది.

ఆంధ్ర ప్రగతి చిత్తూరు నవంబర్ 03:
వైసీపీ ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఆమె మీడియాతో మాట్లాడారు. "సొమ్ము కేంద్రానిది సోకులు జగన్ ప్రభుత్వానిది అన్న చందంగా పాలన సాగుతోంది. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. కేంద్రం ప్రభుత్వం చొరవతో చేపట్టిన జాతీయ రహదారులు మినహా రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. చిత్తూరు విజయ సహకార పాలడైరీని 99 ఏళ్లకు అమూల్ సంస్థకు అప్పగించడం దారుణం. చిత్తూరు సహకార చక్కర ఫ్యాక్టరీని తెరపించక పోగా ఆస్తులను అమ్మేందుకు జగన్ ప్రభుత్వం సిద్ధం కావడం బాధాకరం. పండ్ల పరిశ్రమల యాజమాన్యాలకు ప్రభుత్వం సిండికేట్ అయి మామిడి రైతులను దోచుకుంటుంది. ఇలాంటి ప్రభుత్వాన్ని శాశ్వతంగా ఇంటికి పంపాల్సిన అవసరం ప్రజలపై ఉంది." అని పురందేశ్వరి వ్యాఖ్యానించారు.





## ఏపీని జగన్ సర్వనాశనం చేశాడు.

ఆంధ్ర ప్రగతి ప్రకాశం నవంబర్ 03:
మోదీ ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ సీనియర్ నేత తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ…"కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాలు ఆంధ్ర రాష్ట్రానికి రాహుకేతువులుగా దాపురించారు.ఆంధ్రప్రదేశ్‌ని సీఎం జగన్ అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చాడు.1956 నుంచి 2014 వరకు 16 మంది ముఖ్యమంత్రుల కాలంలో ఆంధ్రప్రదేశ్ అప్పు లక్ష కోట్లు ఉంది. జగన్ నాలుగేళ్లలో ఏడున్నర లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్ల పాలనకు మించినట్లుగా జగన్ పాలన ఉంది.
జగన్ పాలనలో రాష్ట్రం రౌడీ రాజ్యం అయ్యింది. ఎర్రచందనం, ఇసుక, మద్యం, ల్యాండ్ మాఫియాగా రాష్ట్రం తయారైంది. నవరత్నాలు నకిలీ రత్నాలుగా మారాయి. మాట తప్పడం మడమ తిప్పడం జగన్ దినచర్యగా మారింది" అని తులసిరెడ్డి ఎద్దేవ చేశారు.

## ఏపీలో ఘోరంగా రాజ్యాంగ ఉల్లంఘన..!

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 03:
మూడేళ్ల కిందట ఏపీలో రాజ్యాంగ ఉల్లంఘనలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని హైకోర్టు న్యాయమూర్తి గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘన జరిగిందనే అంశంలో రెండో అభిప్రాయం లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తేల్చి చెప్పింది.పౌరుల హక్కుల్ని హరించేలా ఏ రాష్ట్రం చట్టం చేయకూడదని రాజ్యాంగంలోని అధికరణ 13 స్పష్టం చేస్తోందని కానీ ప్రభుత్వం ఉల్లంఘిస్తోందన్నారు. దీనిపై హడావుడిగా సుప్రీంకోర్టుకు వెళ్లిన ఏపీ ప్రభుత్వం స్టే తెచ్చుకుంది. అయితే ఇప్పుడు ఆ న్యాయమూర్తి చెప్పిన రాజ్యాంగ ఉల్లంఘన ప్రతి ఒక్క అంశంలోనూ జరుగుతోంది. చట్టం, న్యాయం, రాజ్యాంగం అనేది ఏపీలో ఓ కామెడీ వస్తువు అయిపోయింది.
నిన్నటికి నిన్న చంద్రబాబు విడుదల సందర్భంగా స్వీట్లు పంచారని నెల్లూరులో కొంత మందిపై కేసులు పెట్టేశారు. గతంలో శాండ్ ఆర్ట్ వేశారని హత్యాయత్నం కేసులు పెట్టారు. ఇలాంటికేసుల లెక్క తీస్తే.. కొన్ని వేల కేసులు ఉంటాయి. ఇలాంటి కేసులు పెట్టమనా చట్టాలు చేసింది ? . దొంగతనాలు, హత్యలు, రేప్‌లు విచ్చలవిడిగా జరుగుతున్నా నిందితులంతా కులాసాగా ఉన్నారు. నేరస్తుల్లో ఎవరికీ భయం లేదు ఎంత దారుణమైన పరిస్థితి ఉందంటే బ్యాంకులకు కత్తులతో వెళ్లి డబ్బులు దోచుకెళ్లిపోతున్నారు. పట్టపగలు ఇళ్లలోకి వచ్చి కత్తులతో పొడిచేస్తున్నారు. ఎవరూ దొరకరు దొరికినా వదిలి పెట్టేస్తారు. ఇంత ఘోరమైన లా అండ్ ఆర్డర్ ప్రపంచంలో మరే దేశంలోనూ ఉండదేమో ?
ఓ వైపు ప్రతిపక్ష నేతలపై ఇష్టారీతిన కేసులు పెట్టేస్తూంటారు. పోలీస్ స్టేషన్ వారీగా చూసుకున్నా%ా% రాజకీయ కేసులే ఎక్కువ. టీడీపీ నేత అనే వ్యక్తి కాలు బయట పెడితే కేసు. ఇంకా ఎక్కువ టార్గెట్ చేసుకోవాలంటే రాజద్రోహం కేసులు కూడా పెట్టి అరెస్టు చేసి కొట్టేయడమే. ఈ కేసుల్లో సాక్ష్యాలుండవుకానీ శిక్ష వేసేస్తారు. దాంతో ఇక తమ పని అయిపోయిందని చార్జిషీట్లు కూడా దాఖలు చేయరు., రాజ్యాంగం అంటే%ా% ఇంత కామెడీ అయిపోయింది.
న్యాయస్థానాలతోనూ ఓ ఆట ఆడుకుంటున్నారు. కేసులను రాత్రికి రాత్రి పెట్టేస్తారు. కానీ ఏదైనా విచారణకు వస్తే రెండు వారాలు, వారాలు విచారణ కావాలని అడుగుతూ ఉంటారు. రాజకీయ ప్రత్యర్థుల్ని అరెస్టు చేయడం %ా% లోపల ఉంచి వారాల తరబడి వాయిదాలు కోరడం అంతకు మించి బయట ప్రెస్ మీట్లు పెట్టి తప్పుడు ప్రచారాలు చేయడం అంతా కామన్ అయిపోయింది. ఏపీలో ఎవరికీ హక్కులు లేవు. దొంగలకు హంతకులకు మాత్రమే రాజ్యాంగానికి అతీతంగా ప్రత్యేక హక్కులు ఉంటాయి. ఇంత ఘోరమైన రాజ్యాంగ ఉల్లంఘన ఏపీలో జరుగుతున్నా వ్యవస్థలన్నీ కళ్లు మూసుకుని కేంద్రం సైతం చూసీ చూడనట్లుగా ఉండటం పతనమవుతున్న భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు సంకేతం




## జర్నలిస్టుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం జగన్.

### -ఏపీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు మంత్రివర్గం ఆమోదం. -ప్రతి జర్నలిస్టుకు మూడు సెంట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం.
### -రాష్ట్రంలో కులగణనకు ఆంధ్రప్రదేశ్ కేబినెట్ ఆమోదం. -కర్నూలులో నేషనల్ లా వర్సిటీకి మరో 100 ఎకరాల భూ కేటాయింపు.
### -ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలకు విద్యుత్‌పై రాయితీ వచ్చేందుకు ఆమోదం.

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 3:
అమరావతిలో శుక్రవారం జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి వారి జీవితాల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి వెలుగులు నింపారు. ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ప్రతి జర్నలిస్టుకు మూడు సెంట్ల స్థలాన్ని దీపావళి కానుకగా సీఎం జగన్ ఇస్తూ వారి జీవితాల్లో దీపావళి కాంతులు నింపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సీఎం జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఏపీ మంత్రివర్గ సమావేశం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ శాఖలు సమర్పించిన 38 ప్రతిపాదనలపై కేబినెట్ చర్చించింది. అనంతరం పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా 6,790 ఉన్నత పాఠశాలల్లో నైపుణ్యాభివృద్ధి కోసం కేంద్రాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నెరవేస్తూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. కర్నూలులో నేషనల్ లా వర్సిటీకి మరో 100 ఎకరాల భూ కేటాయింపునకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. పరిశ్రమలకు కొత్త భూ కేటాయింపు విధానం, కర్నూలు జిల్లాలో 800 మెగావాట్ల పవన విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.రాష్ట్రంలో కుల గణన, సామాజిక, ఆర్థిక అంశాల గణన చేపట్టేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పోలవరం నిర్వాసితుల ఇళ్ల పట్టాలు, స్థలాల రిజిస్ట్రేషన్‌కు స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీల మినహాయింపునకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలకు విద్యుత్‌పై రాయితీ వచ్చేందుకు ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో పరిశ్రమల ఏర్పాటు నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. నంద్యాల, కడప జిల్లాల్లో ఎక్రెన్ ఎనర్జీకి 902 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 5,400 ఎకరాల భూమి కేటాయింపునకు నిర్ణయం తీసుకుంది. పిడుగురాళ్ల మున్సిపాలిటీకి చెందిన ఎకరం భూమి తనఖాపై కేబినెట్‌లో చర్చ జరిగింది. మున్సిపాలిటీలో రూ.8కోట్ల రుణ సేకరణకు అనుమతించాలని కేబినెట్‌కు పురపాలక శాఖ ప్రతిపాదించింది.



# ఖరీఫ్ లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

## - బ్యాంకుల్లో, సొసైటీలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలి.- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 03: ఖరీఫ్ లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, అలాగే బ్యాంకుల్లో, సొసైటీలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంద్యాల సమీపంలోని కేసీ కెనాల్ పరివాహక ప్రాంతంలో రామకృష్ణ, సీపీఐ నాయకులు, రైతులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేసీ కెనాల్ వెంట నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వెంట రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు,సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్ లు పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు అన్యాయం జరుగుతుందని, ఖరీఫ్ సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంట ఎండిపోయి పెట్టిన పెట్టుబడి రాక రైతులు ఒకవైపు



నష్టపోతుంటే, నీళ్ళు లేక రైతులు పంటలు వేయలేక తల్లడిల్లిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. కెసి కెనాల్ పరివాహక ప్రాంత రైతులు నీళ్లు లేక పంట చేతికి రాదనే బెంగతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. తుంగభద్ర నుండి మనకు రావాల్సిన 10 టీఎంసీల నీరు ఇప్పటివరకు రాలేదని, అలాగే శ్రీశైలం రిజర్వాయర్లో నీరు అడగంటి పోతుందన్నారు. రిజర్వాయర్లలో నీళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా మిరప, పత్తి పంట రైతులు ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు వస్తుందో లేదో అని ఆవేదన చెందుతున్నారని రామకృష్ణ పేర్కొన్నారు. నీళ్ల కోసం రైతులు రోడ్డెక్కే పరిస్థితి దాపూరించిచిందన్నారు. తెలంగాణా ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్రం కృష్ణా నది జలాలపై పున సమీక్ష పేరుతో అన్యాయం చేస్తుందని ఆయన ఆరోపించారు. గతంలో కూడా కర్ణాటక ఎన్నికలప్పుడు అప్పర్ భద్ర డ్యాంకు 530 కోట్లు కేటాయించి అన్యాయం చేసిందన్నారు. ప్రస్తుతం పునః సమీక్ష పేరుతో ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేస్తుందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో దాదాపు 400 మండలాల పైచిలుకు 18 జిల్లాల్లో 400 మండలాల పైచిలుకు కరువును ప్రభుత్వం ప్రకటించిందని కేంద్రం కూడా వెంటనే కరువు బృందాలను పంపి రాష్ట్రంలో పరిశీలించి కరువు సహాయక చర్యలు అందించాలని రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సిపిఐ నాయకులు సుబ్బరాయుడు, సోమన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు,
ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగ రాముడుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు

# విద్యుత్ బకాయిల పేరుతో గ్రామపంచాయతీ నిధులను దొంగిలించడం సిగ్గుచేటు.

ఆంధ్ర ప్రగతి విజయవాడ నవంబర్ 03:



విద్యుత్ బకాల పేరుతో గ్రామపంచాయతీ నిధులను దొంగిలించడం సిగ్గుచేటని పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వై బి వి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ మరియు సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడలోని బాలోత్సవ భవన్లో పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వై వి బి రాజేంద్రప్రసాద్ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు పంచాయతీరాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఛాంబర్ రాష్ట్ర చాంబర్ కార్యవర్గ సభ్యులుదేగలకృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలోని సర్పంచులు పడుతున్న ఇబ్బందుల పైన, ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలను కలిసిన తర్వాత రాష్ట్రానికి కేంద్ర అధికారుల బృందం వచ్చి విచారణ చేసిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వము పరిగణంలోకి తీసుకోకపోవడం సిగ్గుచేటని,రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల నిధులను విద్యుత్ బకాయిల పేరుతో దొంగలించడం భవిష్యత్తులో మా హక్కుల కోసం తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ అధినేతలను కలిసి రాబోయే ఎలక్షన్లలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు సర్పంచుల ఖాతాలలోకి జమ అయ్యేటట్లు చూడాలని మా తీర్మానాలను త్వరలో పార్టీ అధ్యక్షులు కలుస్తామని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధుల,సర్పంచుల అధికారాలను తీసివేయడం,గ్రామ సచివాలయాలు, వాలంటీర్లు, సర్పంచుల హక్కులు ,అధికారాలు, నిధులు, విధులు బాధ్యతలను హైజాక్ చేసి సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చివేసి పంచాయతీరాజ్ వ్యవస్థను విచ్ఛిన్నం చేశారని మా హక్కులు మాకు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఏపీ అభివృద్ధి కేసీఆర్ కు కనిపించలేదా..?



ఆంధ్ర ప్రగతి తాడేపల్లి నవంబర్ 03: పక్క రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ అక్కడ ఎన్నికల జరుగుతుంటే.. ఏపీలో రోడ్లు గురించి మాట్లాడం విచిత్రంగా ఉందన్నారు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి.తెలంగాణలో ఎన్నికలు ఉన్నందునే ఆ రాష్ట్ర సీఎం కేసీఆర్ ఏపీ గురించి మాట్లాడుతున్నారేమో అన్నారు. ఎన్నికల్లో గొప్పగా చెప్పుకోవడానికి కేసీఆర్ చిన్నచిన్న రోడ్ల గురించి మాట్లాడి ఉండొచ్చన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ ప్రభుత్వం గత నాలుగున్నరేళ్లలో సుపరిపాలన అందిస్తోందని.. ప్రజల ప్రశంసలు అందుకుంటోందన్నారు.రాష్ట్రంలో తెచ్చిన పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పింఛన్ పథకాన్ని కేసీఆరే మెచ్చుకొన్నారని.. వైఎస్ జగన్‌లాగా పెన్షన్ అందిస్తామని ఈ మధ్యనే చెప్పారన్నారు. పోలవరం విలీన మండలాల ప్రజలను మళ్లీ తెలంగాణలో కలుస్తారా.. అని అడిగితే వెళ్లబోమని అంటున్నారన్నారు. ఏపీలో అభివృద్ధి చూసి ఏపీలోకి వస్తున్నామని 7 గ్రామాల ప్రజలు చెబుతున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు నచ్చాయని వారు చెబుతున్నారని..తాము పక్క వారి గురించి ఎప్పుడూ మాట్లాడబోమన్నారు.

# ఎన్ సి ఆర్ టి సర్వే పరీక్ష కేంద్రన్నీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఒంగోలు పట్టణంలో విద్యా ప్రమాణాల పెంపుదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయని ప్రకాశం జిల్లా కలెక్ట ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను అంచనా వేసేందుకు ఎన్.సి.ఆర్.టి. ఆధ్వర్యంలో ఒంగోలులోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సర్వే పరీక్ష కేంద్రాన్ని శుక్రవార ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో పరీక్ష జరుగుతన్న తీరును ఆయన పరిశీలించారు. అనంతరం కలెక్టర్ దినేష్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ, విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలను అంచనా వేసేందుకు 3వ తరగతి, 6వ తరగతి, 9వ తరగతి విద్యార్థులకు ఎన్.సి.ఆర్.టి. ఒక సర్వే పరీక్ష నిర్వహిస్తోందన్నారు. జిల్లాలోని ఒక వెయ్యి 740 పాఠశాలల్లోని 39 వేల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖధికారి సుబ్బారావు పాల్గోన్నారు

# వాలంటీరీ నియామకం



యర్రగొండపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయములో యర్రగొండపాలెం గ్రామ సచివాలయం-2 వాలంటీర్ గా గోరంట్ల సాయి కీర్తికి నియామక పత్రం అందచేసిన యర్రగొండపాలెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దొంత కిరణ్ గౌడ్ %గ్రూజ% చేదూరి విజయ భాస్కర్

# హనుమాన్ జంక్షన్ పోలీస్ సిబ్బందికి యూనిఫామ్ ఏర్పాటుచేసిన పుట్టగుంట

హనుమాన్ జంక్షన్ పోలీస్ సిబ్బందికి యూనిఫామ్ ఏర్పాటుచేసిన పుట్టగుంట : కృతజ్ఞతలు తెలిపిన సిఐ నరసింహమూర్తి.హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న 40 మంది పోలీస్ సిబ్బందికి పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ చైర్మన్పుట్టగుంట సతీష్ కుమార్ యూనిఫామ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు నవీన్ నరసింహమూర్తి మాట్లాడుతూ పుట్టగుంట సతీష్ కుమార్ పోలీస్ డిపార్ట్మెంట్ కోసం లక్షలాది రూపాయలు విరాళాలుగా అందించటమే కాకుండా హనుమాన్ జంక్షన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్మించి ఇచ్చారన్నారు. సీసీ కెమెరా వ్యవస్థ పూర్తిస్థాయిలో అందించిన ఘనత ఆయనదని ప్రశంసించారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ జంక్షన్ సర్కిల్ కార్యాలయ భవన నిర్మాణానికి ఆయన అందించిన ఆర్థిక సహాయం చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. హనుమాన్ జంక్షన్ ఎస్సై అన్నాబత్తుల దుర్గ లక్ష్మి జనార్ధన్ మాట్లాడుతూ పుట్టగుంట సతీష్ కుమార్ అనేక సేవా కార్యక్రమాలు చేసి తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారని అన్నారు. హనుమాన్ జంక్షన్ పోలీస్ సిబ్బందికి యూనిఫామ్ ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా పుట్టగుంట సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజల క్షేమం కోసం రాత్రింబవళ్లు కష్ట పడుతున్న పోలీసు సిబ్బందికి ఎంత చేసినా తక్కువేనని అన్నారు.

# నూతన వస్త్ర దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న బాలినేని సతీమణి

ప్రకాశం జిల్లా :: ఒంగోలోని కర్నూల్ రోడ్డులో శుభమస్తు నూతన వస్త్ర దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న బాలినేని శ్రీనివాస్ రెడ్డి సతీమణి శ్రీమతి శచి దేవి మరియు ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ శ్రీమతి గంగాడ సుజాత గారు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మెన్ కుప్పం ప్రసాద్ గారు డిప్యూటీ మేయరు వేమూరి సూర్యనారాయణ గారు తదితరులు పాల్గొన్నారు.

# విడో ఫండ్ నుండి 50,వేలు రూపాయల చెక్కుఅందించారు

చిత్తురు జిల్లా
సెప్టెంబర్ నెల 11వ తేదీన ఏ.ఆర్. ఆఫీస్ నందు విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన శ్రీ కె.కమల్నాథ్ రెడ్డి, %ూా=ా×%, చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ వై.రిశాంత్ రెడ్డి,%ఖ్రూా% గారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ ఎల్.సుధాకర్ గారు జిల్లా పోలీస్ కార్యాలయం %ఃూాూా% శ్రీ దస్తగిరి మరియు పోలీస్ ఆఫీస్ క్లర్క్ శ్రీ పార్ధ సారధి గారి సమక్షంలో విడో ఫండ్ లో నుండి 50,000/- రూపాయల చెక్కు మరియు ఫ్లాగ్ ఫండ్ నుండి 25,000/- రూపాయల చెక్కును వారి సతీమని శ్రీమతి కె.విజయలక్ష్మి గారికి అందజేయడం జరిగింది. అడిషనల్ ఎస్పీ గారు వారి సతీమని తో మాట్లాడుతూ పోలీస్ డిపార్టుమెంటు తరపున వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడు సిద్దంగా ఉంటామని వారి కుటుంభానికి రావలసిన అన్ని ప్రయోజనాలను త్వరగా అందేలా చేస్తామని తెలిపారు.

# కంభం: పకడ్బందీగా ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే

కంభం మండలంలో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వేను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ బి. మాల్యాద్రి తెలిపారు. శుక్రవారం మండలంలోని పలు పరీక్షా కేంద్రాలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఆయా పాఠశాలల్లో విద్యా సామర్థ్యాలను అంచనా వేసేందుకు 3, 6, 9వ తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించి, వాస్తవ సామర్థ్యాలను అంచనా వేయవచ్చన్నారు.

# స్పందనలో ప్రజలనుంచి అర్జీలను స్వీకరిస్తున్న సంయుక్త కలెక్టర్.

ప్రకాశం జిల్లా
కొనకనమిట్ల లో జరిగిన మండలస్థాయి స్పందన లో ప్రజలనుంచి అర్జీలను స్వీకరిస్తున్న సంయుక్త కలెక్టర్ శ్రీ.కె.శ్రీనివాసులు గారు. ప్రజలు తమ సమస్యలను అర్జీలను జాయింట్ కలెక్టర్ తీసికోని పరిశీంచంటంజరిగినది మండల అధికారులతో మాట్లాలాడిన ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారించండి అని చెప్పాటం జరిగినది ఈ కార్యక్రమంలో మార్క్ పురం %వీశ్రీఖ% కందూరు నారయణరెడ్డి మండల అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు



# కేంద్ర మంత్రి అమిత్ షా తో జూనియర్ ఎన్టీఆర్ భేటీ..?



ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ నవంబర్ 03:
కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ మరోసారి భేటీ కాబోతున్నారు. ఇప్పుడీ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గత సంవత్సరం మునుగోడు ఎన్నికల సమయంలో అమిత్ షా, ఎన్టీఆర్ భేటీ అయిన విషయం తెలిసిందే.శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలోని నోవాటెల్ హెూటల్‌లో దాదాపు అరగంట సేపు వీరిద్దరూ సమావేశమయ్యారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మళ్ళీ అమిత్‌షా, ఎన్టీఆర్ భేటీ కానున్నారనే వార్త ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. వీరి భేటీ వెనుక కారణం ఏమిటి అనేది ఎవ్వరికీ అర్థం కావడం లేదు. వీరు ఎప్పుడు సమావేశం కానున్నారనే తెలియాల్సి ఉంది.ఈమధ్యకాలంలో పొలిటికల్‌గా ఎన్టీఆర్ స్పందించింది లేదు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన సందర్భంలోనూ ఎన్టీఆర్ పెదవి విప్పలేదు. మరి కేంద్ర హెూం మంత్రితో ఎన్టీఆర్ ఎందుకు భేటీ కానున్నాడో తెలియాల్సి ఉంది.

# అద్దంకిలో బాలింత మృతిపై విచారణ

: అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో గత నెల 30వ తేదీన
బాలింత మృతి చెందిన విషయం తెలిసిందే. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గురువారం ఆస్పత్రిలో ఉన్నత స్థాయి వైద్య బృందం విచారణ జరిపారు. వైద్య బృందం మాట్లాడుతూ.. కాన్పు తర్వాత గుండెనొప్పి వచ్చిందని తెలిపారు. వెంటనే అంబులెన్సులో ఒంగోలు రిమ్స్కు తరలించే లోపే మృతి చెందినట్లు వైద్య బృందం స్పష్టం చేసింది



# రామచిన్న విద్యాసంస్థలందు విజిలెన్స్ అవగాహన కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 03:
నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల నందు నవంబర్ 3వ తారీకు శుక్రవారం నాడు యూనియన్ బ్యాంక్ సిబ్బంది విజిలెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ శ్రీ రామకృష్ణారెడ్డి మరియు నరసింహారావు రీజినల్ హెడ్ ఆఫ్ యూనియన్ బ్యాంక్, కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య , విజిలెన్స్ ఆఫీసర్ రాజశేఖర్,బ్యాంకు మేనేజర్ రవీంద్ర కుమార్ మరియు యూనియన్ బ్యాంక్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.
కార్యక్రమంలో భాగంగా చైర్మన్ శ్రీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మనిషిలో ఉన్న స్వార్థమే నేటి అవినీతికి దారితీస్తుందని అవి ఇది తగ్గించడంలో మనందరి బాధ్యత ఉందని మనం రేపటి అవినీతి లేని భవిష్యత్తుకు మార్గం కావాలని చెప్పారు. మనం ఎన్నుకున్న నాయకుడు కూడా అవినీతి కట్టడిలో ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. కాబట్టి మంచి నాయకుడిని ఎన్నుకోవడం కూడా మనందరి బాధ్యతని తెలిపారు. మనం చిన్ననాటి నుండి పిల్లలకు అవినీతి తప్పు మార్గం అని బోధించాలని తెలియజేశారు.నేడు అవినీతిని గుర్తించి కట్టడి చెయ్యవల్సిన యాజమాన్యమే అవినీతికి పాల్పుతున్నట్లు తెలియజేశారు.మనం వాటిని అరికట్టడంలో ముందడుగు వేయాలన్నారు.అవినీతి జరుగుతున్నప్పుడు పిర్యాదు చేసినట్లైంతే ఎంతో వరకు అవినీతిని కట్టడి చేయవచ్చని తెలిపారు.సమాజం గురించి తెల్సుకోవటానికి విద్యార్థులకు కళాశాల కమ్యూనిటీ ప్రాజెక్ట్ చేసే అవకాశం పిల్లలకి కల్పించినట్లు తెలిపారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నరసింహ రావు రీజినల్ హెడ్ ఆఫ్ యూనియన్ బ్యాంక్ మాట్లాడుతూ నేటి సమాజం నాడు గాంధీ చెప్పిన సత్యం ,అహింసల వైపు కాకుండా అవినీతి వైపు దారితీస్తుందని చెప్పారు.ఏది మంచి ఏది చెడు అని మనం గ్రహించాలన్నారు. మన తప్పును మనం తెలుసుకొని తప్పులుప్రశ్నించుకోవాలన్నారుభారత దేశ అభివృద్ధికి మనం కూడా కారణమన్నారు.కాబట్టి ఇకపై అవినీతి లేని దేశంగా మన భారతదేశాన్ని తీరిదిద్దాల్సిన బాధ్యత మనందరిని తెలిపారు. దాని కొరకు మనదే ముందడుగు అని చెప్పారు. బ్యాంకు మేనేజర్ రవీంద్ర కుమర్ మాట్లాడుతూ అవినీతి యొక్క రకాలను తెలియజేశారు. అనర్హులు పైకి ఎదగడం వల్ల అవినీతి పెరుగుతుంది అన్నారు.అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం వల్ల వీటిని ఎంతోవరకు తగ్గించవచ్చు అన్నారు.
కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ మన చట్టాల గురించి మనం తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ప్రపంచంలో అవినీతిపై జరిగిన సర్వేలో పలు దేశాలు ముందుండగా మన భారతదేశ 80 స్థానంలో ఉందని తెలియజేశారు. అవినీతి మన



దేశ అభివృద్ధిని భంగపరుస్తుంది తెలిపారు.
విజిలెన్స్ ఆఫీసర్ రాజశేఖర్ మాట్లాడుతూ సి. వి. సి గురించి స్పష్టంగా తెలియజేశారు.మనం అవినీతి కట్టడిలో చేయవలసిన మొట్టమొదటి పని ఫిర్యాదు అని తెలిపారు.కాబట్టి ఫిర్యాదు చేసే విధానాన్ని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా 'సే నోటు కరెక్షన్ కమిట్ టు ది నేషన్' అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అందులో మొదటి స్థానంలో పి మధువాణి ఎం.ఎస్.సి.ఎస్ రెండవ స్థానంలో ప్రణీత ఎం.ఎస్.సి.ఎస్ మూడో స్థానంలో సుజాత రెడ్డి బి.కాం నిలిచారు.విజేతలకు ట్రోఫీలను అందజేశారు. చివరగా యూనియన్ బ్యాంకు సిబ్బందిని డాక్టర్ జి రామకృష్ణ రెడ్డి సత్కరించారు



# అభ్యసన సామర్థ్యాలపై నిర్వహించిన పరీక్షలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 03:
అన్ని పాఠశాలల్లో 3వ తరగతి, 6వ తరగతి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలపై సర్వే కొరకు నిర్వహించిన పరీక్షలను జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆకస్మికంగా పరిశీలించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని కెఎన్ఎమ్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో 3, 6, 9 తరగతులనుండి తరగతివారీగా ఎంపికచేసిన 30మంది విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలను తనిఖీ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కే ఎన్ ఎం మునిసిపల్ ఉన్నత పాఠశాలలో 3, 6, 9 తరగతులనుండి తరగతివారీగా ఎంపికచేసిన 30మంది విద్యార్థులకు నిర్వహించిన పరీక్షను కలెక్టర్ పరిశీలించారు.జిల్లావ్యాప్తంగా ఎంపికచేసిన 1116 పాఠశాలల్లో , 28938 మంది విద్యార్థులు ఈ సర్వేలో పాల్గొన్నారు. అలాగే 2232 మంది ఉపాధ్యాయులు,1116 మంది ప్రధానోపాధ్యాయులకు సర్వే నిర్వహించారు. ఈ సర్వే ద్వారా పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తారని డీఈఓ సుధాకర్ రెడ్డి కలెక్టర్ కు వివరించారు. అనంతరం సర్వ శిక్ష అభియాన్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# సార్వత్రిక ఎన్నికల ప్రశాంత నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు.

## -ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 03:
వచ్చే సార్వత్రిక ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణం లో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ఠ ప్రణాళికలు రూపొందించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లకు సూచించారు.
శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్.పి లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డా మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సరళి సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ఠ ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లకు సూచించారు. తప్పులు లేని ఓటర్ల జాబితా, మార్గదర్శకాల మేరకు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, ఈవిఎం, ప్లానింగ్, పోలింగ్ సిబ్బంది, పోస్టల్ బ్యాలెట్ పేపర్, లా అండ్ ఆర్డర్, ఎలక్షన్ వ్యయం, పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్, కౌంటింగ్ తదితర అంశాలపై క్రమ పద్ధతిలో పకడ్బందీ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈవిఎం లు, వివి ప్యాట్ వాటి సంబంధిత పరికరాలను భద్ర పరుచుటకు స్ట్రాంగ్ రూమ్ లు పూర్తి స్థాయిలో భద్రత ప్రమాణాలు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాధారణ ఎన్నికలలో ప్రధానంగా శాంతిభద్రతలు సరిహద్దు చెక్ పోస్టు ల ఏర్పాటు, కమ్యూనికేషన్ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ డా మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి నివేదించారు. ఎన్నికల నిర్వహణకు మానవ వనరులు, ఎన్నికల సమాగ్రి, సమస్యాత్మక



పోలింగ్ స్టేషన్లకు సంబంధించి మ్యాపింగ్, సి విజిల్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కమ్యూనికేషన్ ప్లాన్, తదితర అంశాలను సమగ్రంగా వివరించారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పోలీస్ స్టేషన్ల రేషనలైజేషన్ తదితర అంశాలపై ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి సూచనలను పరిగణలోకి తీసుకొని ఎన్నికల కమిషన్కు ప్రతిపాదనలు సమర్పించామన్నారు.

# షిర్డీ సాయి విద్యార్థికి రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి.



ఆంధ్ర ప్రగతి ఆలమూరు నవంబర్ 03:
హైదరాబాదుకు చెందిన మన సంస్కృతి సంస్థ వారు ఆంధ్రా తెలంగాణ రాష్టాలలో నిర్వహించిన తెలుగు, హిందీ ప్రతిభా పోటీ పరీక్షలలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ విద్యార్థిని అడబాల ప్రణవి నాగదేవి తెలుగు విభాగంలో రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతిని సాధించింది. ఈ మేరకు హైదరాబాద్ తిలక్ రోడ్‌లో గల తెలంగాణా సారస్వత పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రణవి దేవికి మేమెంటో సర్టిఫికెట్లను అందజేశారు. ఎనిమిదో తరగతి చదువుతున్న ప్రణవి దేవి తెలుగు పట్ల ఆసక్తి కనబరచడంతో ఆ పాఠశాల యాజమాన్యం ప్రోత్సహించి ఈ పోటీలకు పంపించారు.అలాగే ఈ పాఠశాల ఏడో తరగతి విద్యార్థిని గంధం వెంకటలక్ష్మి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి గెలుచుకుంది. మొత్తం ఆంధ్రా తెలంగాణ రాష్ట్రాలలో 2,324 పాఠశాలల విద్యార్థులు ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు.ఈ బహుమతులు సాధించిన విద్యార్థులను షిర్డీ సాయి విద్యాసంస్థల చైర్మన్ ఉమారాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

# సీఎం జగన్ ప్యాలెస్ వదిలి పొలం బాట పట్టాలి.

## -అన్నదాత ఆత్మహత్యలు అన్ని ప్రభుత్వ హత్యలే. -వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలి.

## -రాయలసీమ ప్రాంతాన్ని కేంద్ర ప్రభుత్వం కరువు ప్రాంతంగా ప్రకటించాలి.

## -జై లక్ష్మీ నరసింహ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు.



ఆంధ్ర ప్రగతి కల్లూరు నవంబర్ 03:
శుక్రవారం నంద్యాల చెక్పోస్ట్ సమీపంలో దామోదరం సంజీవయ్య భవనంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశంలో కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు జ. లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ...కరువు దరువు వేస్తుంది. వర్షాభావంతో వ్యవసాయ రంగం కుదేలైంది. చినుకు జాడ.. లేక పంట చేతికి రాక రైతన్న ఆశ ఆవిరైంది. దీంతో సగటు మనిషి బతుకు భారమైంది. వ్యవసాయ పనులు లేక కూలన్న బతుకు బండి వలస బాట పట్టింది. రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని జిల్లాలలో ఏ గ్రామానికి వెళ్ళినా ఇదే పరిస్థితి. పల్లె పల్లెనా దుర్భిక్షం తాండవిస్తుంది చివరికి పశుగ్రాసం కూడా చేతికి రాలేదు. ఇలాంటి కష్టకాలంలో కరువు మండలాలుగా ప్రకటించి ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నదాతలు ఆశపడ్డారు.అయితే ప్రభుత్వం కొన్ని మండలాలకు మొండి చేయి చూపించింది.కరువు మండలాలలో జాబితాలో పేర్లు లేకపోవడంతో కరువుకు కాటుకు గురైన కర్షకులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఇదెక్కడి న్యాయమని లక్ష్మీ నరసింహ యాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
ప్రభుత్వం తక్షణమే రైతులకు నష్టపరిహారం లక్ష రూపాయలు చెల్లించాలి.రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా కింద 25 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లించి ఆ కుటుంబంలో ఒకరి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. వెంటనే మిగిలిన మండలాలను కరువు మండలాలను ప్రకటించాలిప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను అమలు చేయాలి విద్యుత్ కోతలు నివారించాలి ఉపాధి పనులు వెంటనే ప్రారంభించి వలసలు నివారించాలి ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగంతో అనుసంధానం చేయాలి అన్ని పంటలకు సమగ్ర పంటల భీమా అమలు చేయాలిపశుగ్రాసం సరఫరా చేయాలి వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని కొత్త వ్యవసాయ రుణాలు ఇవ్వాలి డిమాండ్ చేశారు.
రైతుల సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి కర్నూలు డిసిసి అధ్యక్షులు బాబురావు నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షుల జై లక్ష్మీ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఏడో తేదీన రాజీవిహార్ అంబేద్కర్ భవన్ నుంచి కలెక్టరేట్ వరకు జరిగే ర్యాలీలో ముఖ్యఅతిథిగా సి డబ్ల్యూ సి మెంబర్ మాజీ పిసిసి అధ్యక్షులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్దరాజు ఏఐసిసి సెక్రెటరీ మయప్పన్ గారు వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్వలి పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి పాణ్యం నియోజకవర్గం కోఆర్డినేషన్ సభ్యులు వడ్డే సాంబశివుడు జిల్లా కార్యదర్శి షేక్షావలి కల్లూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు శేఖరు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ద్వారా 6 లక్షల 25 వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.


ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 03:
నంద్యాల ప్రమాణం చెందిన ఐదు మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 6 లక్షల 25 వేల రూపాయలు విలువలు చెక్కులను శుక్రవారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.



ఆరోగ్య శ్రీ పథకంలో లేని వ్యాధులకు చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం కల్పించి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరియు ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భరోసా కల్పిస్తూ ఆరోగ్యశ్రీ పథకాన్ని కొనసాగించడం జరుగుతుందన్నారు. అయితే ఈ పథకంలో లేని వ్యాధులకు చికిత్స చేయించుకునే ఆర్థిక స్థోమత లేని పేదవారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు ప్రత్యేకంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లబ్ధిదారుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నంద్యాల రెండో పట్టణ అధ్యక్షుడు పున్నా శేషయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ, మునయ్య, వైసీపీ నాయకులు కిరణ్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహానందీశ్వరుని పల్లకి సేవ.

ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 03:
మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ గంగా, కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివారికి ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా పల్లకి సేవ నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి ఆలయ వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.



## సంపాదకీయం

# ముఖాముఖి పోటీ దిశగా తెలంగాణ ఎన్నికలు !

శుక్రవారం 3-11-2023

కర్నాటకలో ఓటమి బిజెపిని దక్షిణాదిలో అడుగుపడనీయకుండా చేస్తోంది. బలపడాలన్న ఆకాంక్ష ఉన్నా తప్పటడుగులు బిజెపిని అడుసులోకి తొక్కేలా చేస్తున్నాయి. తెలంగాణ రాజకీయాలతో ఇప్పుడు ఎన్నికలు ముఖాముఖిగా మారాయి. కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌ల మధ్య పోటీగా మారాయి. బిజెపి ఇక పోటీలో లేదనుకునేలా పరిస్థితులు క్రమంగా మారుతున్నాయి. కేరళలో ఎలాగూ ఛాన్స్ లేదు. తమిళనాట కూడా బిజెపికి ఓట్లు పడవు. పడేదల్లా కర్నాకట తరవాత ఒక్క తెలంగాణలోనే..అదికూడా చేజేతులా చేజార్చుకున్న ఘనత ఆ పార్టీదే. తనవేళ్లతో తన కళ్లనే పొడుచుకున్న చందాన ఇప్పుడు తెలంగాణలో కమలం కకావికలం అవుతోంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీకి అన్నీ ఎదురు దెబ్బలే తగులుతున్నాయి. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించిన తర్వాత మొదలైన కమలనాథుల రాజీనామాలు.. నేటి వరకూ కొనసాగుతూనే ఉన్నాయి. బీజేపీ అభ్యర్థుల జాబితా ప్రకటన వచ్చేసరికి టికెట్లు ఆశించిన, అసంతృప్తులు ఒక్కొక్కరుగా కమలం పార్టీకి గుడ్ బై చెప్పేసి.. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల్లో చేరిపోతున్నారు. కొందరేమో ఇక కమలంతో లాభం లేదనుకుని టాటా చెప్పేస్తున్నారు. మోడీపేరు చెప్పుకుని లబ్దిపొందా లన్న బిజెపికి తెలంగాణలో పప్పులు ఉడకవని తెలిసినా మేకపోతు గాంభీర్యం వదలడం లేదు. ఇప్పటి వరకూ పదుల సంఖ్యలో ముఖ్య నేతలు, సీనియర్లు కాషాయ పార్టీకి రాజీనామా చేశారు. మరోవైపు సీనియర్ నేతలు సైతం అదేబాట పడుతున్నారు. టికెట్లు ఆశించిన యువనేతలు అయితే తీవ్ర అసంతృప్తితో ఇక ఎప్పటికీ న్యాయం జరగదని భావించి కమలానికి గుడ్‌బై చెప్పేస్తున్నారు. అసలు పార్టలో పెద్దగా టిక్కెట్లకు డిమాండే లేదు. కానీ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పనిచేసినప్పటికీ టికెట్ ఇవ్వక పోగా.. కనీసం ఎందుకివ్వ లేదో.. ఈ పరిస్థితి ఎందుకొచ్చిందనే విషయాన్ని కనీసం పిలిపించి మాట్లాడే పరిస్థితి కూడా బీజేపీ అధిష్టానం చేయడం లేదని సీనియర్ నేతలు రగిలిపోతున్నారు. ఈక్రమంలో కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీకి దక్షిణాదిలో బలపడాలన్న ఆకాంక్ష నెరవేరడం లేదు. ఉన్న కర్ణాటకలో కూడా అధికారం తుడిచిపెట్టుకుపోయింది. నాలుగు దక్షిణాది రాష్టాల్లో బీజేపీ బలం అంతంత మాత్రమే. దీంతో ఏపీ,తెలంగాణ రాష్ట్రాల్లో రాజకీయంగా బలం కూడా అంతంతమాత్రంగానే ఉంది. దీనికితోడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అణగదొక్కడానికి బీఆర్‌ఎస్ పార్టీతో బీజేపీ లాలూచీ రాజకీయాలు నడుపుతోందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఏపీలో కూడా అధికార, ప్రతిపక్షాలను దెబ్బతీసి పాతుకు పోవాలని చూస్తోంది. వైసీపీ, టీడీపీలను కాదని బీజేపీకి అధికారం అప్పగించడం కాదుకదా..ఒక్కసీటయినా గెలిపిస్తారా అన్నది అనుమానమే. అయితే ఎపి విభజన తీరుపై ఎపికి అనుకూలంగా ప్రధాని మాట్లాడుతున్న తీరు ఏపీలో సానుభూతిని పొందేందుకు చేస్తున్న ప్రయత్నంగా కనిపిస్తోంది. ఎపిలో అధికారంలోకి రావాలనే దీర్ఘకాలపు వ్యూహాన్ని అమలు చేస్తున్నా..తెలంగాణతో పోలిస్తే అక్కడ దానికి ఏ మాత్రం పునాది లేకుండా పోయింది. వైసిపికి అంటకాగుతోందన్న అనుమానాలు ఉన్నాయి. దీంతో బిజెపిని అక్కడా నమ్మే పరిస్థితి లేదు. దీంతో మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజలు, అర్బన్ ఓటర్లు, విద్యావంతులతో పాటు, సామాన్య హిందూ ఓటర్లలో బలంగా నిలిచేందుకు ప్రణాళిక రచిస్తోంది. దక్షిణాదిలో ఇప్పటికి బీజేపీ చాలా చిన్నపార్టీగానే గుర్తించాలి. అద్వానీ రథయాత్ర కారణంగా బీజేపీ పూర్తిస్థాయి హిందుత్వ పార్టీగా ఎదిగినా తెలంగాణ, ఎపిల్లో మాత్రం సత్తా చాటలేకపోతోంది. సాంప్రదాయక కాంగ్రెస్ ఓటు బ్యాంకుతో నిర్మితమైన వైసీసీని దెబ్బతీసి పరోక్షంగా టీడీపీని బలహీనపరచి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో కనుమరుగు చేయగలిగితే దీర్ఘకాలంలో లాభపడొచ్చని బీజేపీ భావిస్తోంది. ఎన్టీఆర్ తనయ పురంధేశ్వరిని రాష్ట్ర బిజెపికి అధ్యక్షురాలుని చేయడంలోనూ మాస్టర్ ప్లాన్ ఉందని అనిపిస్తోంది. టిడిపి దెబ్బతింటే వారంతా ఇటు బిజెపిలో చేరుతారన్న ఆలోచన కావచ్చు. అందుకే పురందేశ్వరి ద్వారా బిజెపి రాజకీయాలు నడిపిస్తోంది. అనూహ్యంగా ఇప్పుడు టిడిపి నేత చంద్రబాబు కేసుల్లో అరెస్ట్ కావడంతో దానిని క్యాష్ చేసుకునే యోచనలో ఉంది. టీడీపీ బలహీనపడితే తమకు లాభిస్తుందన్న యోచనలో ఆ పార్టీ ఉందన్న ఆరోపణలూ ఉననాయి. ఇకపోతే తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమంటూ జాతీయ, రాష్ట్ర నాయకులు కుండబద్దలు కొడుతున్నా, కొద్ది రోజులుగా పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మాత్రం కేడర్‌ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. సీనియర్ నేతల మధ్య ఉన్న విభేదాలు బహిర్గతం అవుతుండడంతో.. ఇది ఎక్కడకు దారితీస్తుందోనని వారిలో బెంగ పట్టుకుంది. పార్టీలో ఉత్సాహంగా వచ్చి చేరిన వారంతా ఒక్కొక్కరే బయటకు జారుకుంటున్నారు. బిఆర్‌ఎస్‌కు బిజెపి ప్రత్యామ్నాయం కాదన్న విషయాన్ని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఒకరా ఇద్దరా డజనుకుపైగానే పార్టీని వీడారు. బండి సంజయ్ అధ్యక్షుడ య్యాక..పార్టీని గ్రామస్థాయిలోకి తీసుకుని వెళ్లడంతో పాటు..వివిధ పార్టీల్లో ఉన్నవారినంతా బండి లాక్కుని వచ్చారు. బండిని తప్పించగానే వీరుకూడా మెల్లగా జారుకున్నారు. ఇతర పార్టీల నాయకులను ఆకర్షించడం పక్కనబెడితే ఉన్నవారిని బీజేపీ కాపాడుకోలేక పోతోంది. ఎన్నికల వేళ ఆ పార్టీకి షాక్‌లమీద షాకులు తగులుతున్నాయి. ఇప్పటి వరకూ 88 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను బీజేపీ హైకమాండ్ ప్రకటించింది. ఈ రెండు జాబితాల్లోనూ పేర్లు లేక కొందరు రాజీనామా చేశారు. సీనియర్లు ఇమడలేక తప్పుకుంటున్నారు. చిల్లుపడ్డ కుండఖాళీ అవుతున్నా..బిజెపి అచేతనంగా ఉండిపోతోంది. ఎన్నికల్లో నాలుగైదు సీట్లు గెలిచేందు కే బీసీ ముఖ్యమంత్రి నినాదంతో బలహీన వర్గాలను పార్టీ నాయకత్వం ఆకట్టుకునే ప్రయత్నాలు కూడా పెద్దగా ఆకట్టుకునేలా కనిపించడం లేదు. మొత్తంగా ఇప్పుడు తెలంగాణలో రాజకీయాలు మరింత ఆసక్తిక రంగా మారుతున్నాయి. ఎన్నికలు బిఆర్‌ఎస్, కాంగ్రెస్ మధ్యపోరుగా మారాయి. ఓ రకంగా చెప్పాలంటే ముఖాముఖి పోటీగా మారాయి. అందుకు బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ కూడా కాంగ్రెస్‌నే టార్గెట్ చేస్తున్నారు. కాంగ్రెస్ కూడా ఎదురుదాడికి దిగుతోంది. బిజెపి,బిఆర్‌ఎస్, ఎంఐఎంలు ఒక్కటే అని ప్రచారంలో చెబుతోంది. అనూహ్యంగా ప్రజలు కూడా దీనినే నమ్ముతున్నారు. మొత్తంగా ఎన్నికల గోదాలో బిజెపి ఉన్నా లేనట్లుగానే భావించాలి. గతంలోలాగానే వందకు పైగా సీట్లలో డిపాజిట్లు కోల్పోవడం ఖాయమని ఇప్పుడే చెప్పవచ్చు.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించాలి

**కెసిఆర్ కుటుంబ పాలన నుంచి విముక్తం కావాలి**

**తెలంగాణ గ్యారెంటీ పథకాలతో ప్రజలకు మేలు**

**జనగామ కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాపరెడ్డి వెల్లడి**

జనగామ,నవంబర్3 :

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని, భారీ మెజార్టీతో గెలిపించి కెసిఆర్‌కు, బిఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలని జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్‌ఎస్ విఫలమైందన్నారు. అభివృద్ధి చేశామని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, వాటిని ప్రజలు నిలదీయాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ హాయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల హామీలు విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులు ప్రజలలోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ పాలనపై ప్రజలు విసిగెత్తి ఉన్నారని ఆ పార్టీకి చరమగీతం పాడడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓట్లతో బుద్ధి చెప్పాలిని కోరారు. పార్టీ ఆధ్వర్యంలో ఆయన పలు గ్రామాల కార్యాకర్తలతో ప్రచారంపై చర్చించారు. గ్రామాలకు వెళ్లి రాహుల్ సందేశాన్ని వినిపించాలని అన్నారు. బీఆర్‌ఎస్ పాలనతో విసుగెత్తి ఉన్నారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనను కోరుకుంటున్నారన్నారు. తెలంగాణ ఎన్నికల్లో దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య పోరు జరగబోతుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన ప్రకటన నూటికి నూరుపాళ్లు నిజమని అన్నారు. కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ధరణి పేరుతో భూముల్ని లాగేసుకునే కుట్ర జరుగుతోందని, ధరణితో లాభం జరిగింది కేవలం కల్వకుంట్ల కుటుంబానికేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిని ఎత్తేయడం ఖాయమని అన్నారు. ప్రభుత్వ సంస్థలు అన్ని నిర్వీర్యం చేశారని, దోపిడీకి రాజమార్గం ఎంచుకున్నారని అన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి దోపిడీ అయిపోయిందని, ఇప్పుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి దోపిడీకి సిద్ధం అయ్యారని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోచుకుంటు న్న బిఆర్‌ఎస్ ను ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. రైతు భరోసా అనే కార్యక్రమంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వస్తోందని, రూ.15 వేలు ప్రతి ఏడాదికి, కౌలు రైతులకు రూ.12 వేలు ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.5 లక్షల రూపాయలు ఇస్తాం. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు కరెంటు కాల్చే కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తాం. చేయూత పథకం కింద పింఛన్లు రూ.4 వేలు చేయబోతున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల ఆరోగ్యబీమా కల్పిస్తామన్నారు. ప్రజలకు ఇవన్నీ వివరించి వారి ఓట్లను అడుగుతున్నామని ప్రతాపరెడ్డి అన్నారు. బీజేపీకి ఓటేసినా పరోక్షంగా బీఆర్‌ఎస్‌కి ఓటేసినట్లేనని అన్నారు.. ఇక్కడ బీఆర్‌ఎస్ ను పడగొట్టడమే కాకుండా, 2024లో బీజేపీని రానివ్వకుండా అడ్డుకుంటామని అన్నారు. తెలంగాణ కోసం మనమంతా పోరాడితే, సోనియా గాంధీ చారిత్రక నిర్ణయం తీసుకొని రాష్ట్రాన్ని ఇచ్చారరని, చివరకు అది కెసిఆర్ కుటుంబ బందీగా మారిందని అన్నారు.

# ఈ ఎన్నికల్లో కెసిఆర్‌కు గుణపాఠం తప్పదు

**- ధరణి అంటేనే ఉలిక్కి పడుతున్న కెసిఆర్**

**- అక్రమాల కారణంగానే ఈ బెదిరింపులు: షబ్బీర్ అలీ**

కామారెడ్డి,నవంబర్3

అధికార మదంతో విర్రవీగుతున్న కేసీఆర్ కు ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమని మాజీమంత్రి షబ్బీర్ అలీ అన్నారు. కాళేశ్వరం సహా, ధరణి అక్రమాలు అన్నింటిని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కక్కిస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం కౌలు రైతుని మర్చిపోయిందని, కాంగ్రెస్ పార్టీ కౌలు రైతులకు దృష్టిలో పెట్టుకుని గ్యారెంటీ ప్రకటించిందని అన్నారు. కాళేశ్వరం వల్ల బంగారం అయితే అది కేసీఆర్ ఇంటికి చేరిందే తప్ప ప్రజలకు చేరలేదన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి రుణపడి ఉన్నామని అన్నారు. రెండుసార్ల గెలిపిస్తే రైతులకి కేసీఆర్ చేసింది ఏంటని అన్నారు. ధరణి పోర్టల్‌తో కేసీఆర్ భూములు కాజేసింది నిజం కాదా అన్నారు. అందుకే ధరణి అనగానే ఉలిక్కి పడుతున్నారని అన్నారు. బిఆర్‌ఎస్ చేసిన దోపిడీ ప్రజలు గమనిస్తున్నారు. కాళేశ్వరం విషయంలో క్వాలిటీ కంట్రోల్ ఏం అయింది. కాళేశ్వరం భవిష్యత్ ఏంటి...? పక్కన ఊరు ప్రజల గురించి ఆలోచించారా...అని చెప్పాలన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.న ధరణి పోర్టల్ ఎందుకు పనిచేయటం లేదు.. ఈ పోర్టల్ సామాన్యుడికి మేలు జరిగిందా ఆలోచించాలన్నారు. కేజీ టూ పీజీ అన్నారు.. దానిని మరిచారని అన్నారు. కాళేశ్వరం పేరు చెప్పుకొని బీఆర్‌ఎస్ పార్టీ ఓట్లు దండుకుంటుందని ఆరోపించారు. రోజురోజుకీ కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరుగుతోందని, దీంతో బిఆర్‌ఎస్ నేతల్లో వణుకు మొదలయ్యిందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. రాహుల్‌గాంధీ కాళేశ్వరం సందర్శన వెళ్లిన తర్వాత అనేక నిజాలు బయటపడుతున్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం లాగా ఉపయోగపడుతోందని, కమిషన్ల కోసం కాళేశ్వరం అంచనాలను పెంచారని ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు..కాళేశ్వరంపై విమర్శలు చేస్తున్న బీజేపీ ఎలాంటి విచారణ చేయడం లేదంటే ఈ రెండు పార్టీ బంధం కూడా ప్రజలకు అర్థం అయ్యిందని షబ్బీర్ అలీ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌లో లోపాలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం వృథా చేసిన సొమ్ము తెలంగాణ ప్రజలపై అప్పుగా మారింది. కాళేశ్వరం డబ్బులు ఎక్కడ పోయాయని కాంగ్రెస్ ప్రశ్నిస్తోందన్నారు. రైతుల కోసం నీళ్లు ఇవ్వడానికి అని చెప్తూ అన్నివర్గాల ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని, తెలంగాణలో మేం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు.

# ఎన్నికల వేళ పెళ్లి ముహూర్తాలు

## రాజకీయ నాయకులకు కలసరానున్న ప్రచారం

హైదరాబాద్,నవంబర్3 :

అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఇక వివాహాలు వేదికగా మారనున్నాయి. నామినేషన్లు, పెళ్లిళ్ల సీజన్ ఒకేసారి ప్రా రంభం కానుండటంతో పెళ్లి మండపాల్లో రాజకీయ సందడి నెలకొననుంది. ఎన్నికల షెడ్యూలు వెలువడక ముందునుంచే నాయకులు ఇప్పటికే కార్యక్రమం ఏదైనా తప్పకుండా వెళ్లి వస్తున్నారు. పలకరిస్తున్నారు. ఇళ్లకు, ఫంక్షన్ హాళ్లకు వెళ్తూ పరోక్షంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై, నామినేషన్ల దాఖలు ప్రారంభం కావడంతో పాటు ఇక పెళ్లిళ్ల సీజన్ కూడా ఇంచుమించుగా ప్రారంభం కానుంది. దీంతో వివాహ వేదికలే లక్ష్యంగా ప్రచార దూకుడును మరింతగా పెంచేందుకు నాయకులు సిద్ధమవుతున్నారు. నామినేషన్ల ప్రక్రియ నవంబరు 3 నుంచి ప్రారంభమై 30వ తేదీన జరగనున్న పోలింగ్‌తో ముగుస్తుంది. దీంతో ఈ ఈ 27 రోజుల వ్యవధిని అత్యంత కీలకంగా పరిగణిస్తూ ప్రచారానికి ప్రతీ అవకాశాన్ని వినియోగించుకునేందుకు అభ్యర్థులతో పాటు నాయకులు ప్రయత్నాలు చేస్తుంటారు. అందుకు పెళ్లిళ్ల సీజన్ వారికి కలసి రానుండగా వివాహ కుటుంబాలకు కూడా మరో రూపంలో కలసి రానుంది. నవంబరు 3 నుంచి 30వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా వేలాది పెళ్లిళ్లు ఉన్నాయని పురోహితులు అంచనా వేస్తున్నారు. ఎన్నికల తంతులో అసలైన ప్రచార యుద్ధం నామినేషన్ల ప్రక్రియతో ప్రారంభమవుతుంది. అసెంబ్లీ ఎన్నికల నా మినేషన్ల ప్రక్రియ నవంబరు 3వ తేదీతో ప్రారంభం కానుంది. శ్రావణంలో ఆశించిన మేర ముహూర్తాలు లేవు. ఈనెల 15నుంచి ప్రారంభమైన ఆశ్వయుజ మాసంలో అ డపాదడప వివాహ ముహూర్తాలు ఉండగా, నవంబరు 14నుంచి ప్రారంభం కానున్న కార్తీక మాసంలో వివాహ ముహూర్తాలు అధికంగా ఉన్నాయి. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యే నవంబరు 3వరకు మూడు ముహూర్తాల్లో అధిక సంఖ్యలో వివాహాలు ఉన్నాయి. నామినేషన్ల తంతు ప్రారంభమయ్యాక నవంబరులో వివిధ తేదీల్లో మొత్తం 13 రోజులు వివాహ ముహూర్తాలు ఉన్నాయి. దీంతో ఈ రోజుల్లో జరిగే పెళ్లి పందిళ్ల వద్ద ఎన్నికల ప్రచార హడావుడి నెలకొననుంది. వివాహ ముహూర్తాలతో పాటు నవంబరు 3 నుంచి 30వ తేదీ వరకు మరిన్ని ప్రముఖ దినాలు కూడా నాయకుల ఎన్నికల ప్రచారానికి ఉపయోగపడనున్నాయి. నవంబరు 12న దీపావళి పర్వదినం ఉంది. 14న దివంగత ప్రధాని నెహ్రూ జయంతి, జాతీయ బాలల దినోత్సవం, 17న నాగుల చవితి, 19న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి, 27న కార్తీక పౌర్ణమి, గురునానక్ జయంతి, నవంబరు 14 నుంచి కార్తీక మాసం రానుండటంతో అయ్యప్ప స్వామి మాలధారణ, ఈ సందర్భంగా పూజలు కూడా ఎన్నికల ప్రచారానికి నాయకులకు ఉపయోగపడ నున్నాయి.

# మద్దతు కోసం కాళ్లు పట్టుకున్న నేత

జైపూర్, నవంబర్ 3

రాజస్థాన్‌లో కాంగ్రెస్‌లో టికెట్ల కేటాయింపు అసమ్మతికి దారితీ స్తోంది. గతంలో సచిన్ పైలట్ నేతృత్వంలో తిరుగుబాటు జరిగినప్పుడు.. ఆయన వెంట ఉన్న రెబల్స్‌లో కొందరికి ఈసారి టికెట్లు నిరాకరించింది కాంగ్రెస్ అధిష్టానం. దీంతో వాళ్ల అనుచరులు ఆందోళనలకు దిగారు. ఇదిలా ఉండగానే కాంగ్రెస్ అభ్యర్థి ఒకరు.. ఎన్నికల్లో తనకు మద్దతివ్వాలం టూ ఎమ్మెల్యే అభ్యర్థి కాళ్లు పట్టుకోబోయారు. రాజ్‌గఢ్-లక్ష్మణ్‌గఢ్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే జో హారీలాల్ మీనాను కాదని.. తాజాగా రిటైర్డ్ అయిన ప్రభుత్వ అధికారి మంగీలాల్ మీనాకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించింది. దాంతో.. ఇదే స్థానం నుంచి టికెట్ ఆశించిన రాహుల్ మీనా భంగపడ్డా రు. కొన్ని రోజులుగా ఢిల్లీలోనే మకాం వేసిన రాహుల్.. తాజాగా మూడో జాబితా ప్రకటన తర్వాత రాజస్థాన్‌కు తిరిగొచ్చారు. రాజ్‌గఢ్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశమై.. తన ఆవేదనను వెలిబు చ్చారు. ఆ సమయంలో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సమావేశం కొనసాగుతుండగానే అక్క డికి వచ్చిన మంగీలాల్ తనకు అండగా నిలవాలని మోకాళ్లపై కూర్చొని రాహుల్‌ను వేడుకున్నారు. ఒక సోదరుడిలా భావించి తనకు మద్దతు ఇవ్వాలంటూ ఆయన కాళ్లు పట్టుకోబోయారు కూడా. రాహుల్ ఒకింత ఇబ్బందికి గురై.. పాదాలను తాకకుండా మంగీలాల్‌ను ఆపారు.

## ఢిల్లీలో పెరిగిన కాలుష్యం..

# స్కూళ్లు మూసివేత

న్యూఢిల్లీ, నవంబర్ 3(ఆర్ఎన్ఎ): పెరుగుతున్న కాలుష్య స్థాయిల దృష్ట్యా ఢిల్లీలోని అన్ని ప్రభు త్వ, ప్రైవేట్ ప్రాథమిక పాఠశాలలను వచ్చే రెండు రోజుల పాటు మూసివేయనున్నట్లు ముఖ్యమం త్రి అరవింద్ కేజ్రీవాల్ నవంబర్ 2న రాత్రి ప్రకటించారు. జాతీయ రాజధానిలో కాలుష్య స్థాయిలు ఈ సీజన్‌లో మొదటిసారిగా తీవ్రమైన జోన్‌లోకి ప్రవేశించాయి. దీంతో రాబోయే రెండు వారాల్లో మరింత పెరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. 'ఎక్స్'లో పోస్టు చేసిన అరవింద్ కేజ్రీవాల్.. 'పెరుగుతున్న కాలుష్య స్థాయిల దృష్ట్యా, ఢిల్లీలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక పాఠశాలలు రాబోయే 2 రోజుల పాటు మూసివేయబడతాయి' అని తెలిపారు. నేషనల్ క్యాపిటల్ రీజియన్, పరిసర ప్రాంతాలలో ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా, నవంబర్ 3, 4 తేదీల్లో అన్ని పాఠశాలల్లో ఆన్‌లైన్ విధానంలో తరగతులు నిర్వహించాలని నిర్ణయిం చారు. అయితే, పాఠశాలలు ఉపాధ్యాయులు, సిబ్బంది కోసం మాత్రం పాఠశాలలు తెరిచే ఉంటాయని' అధికారులు వెల్లడించారు.అ